**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్ధం/ప్రసారార్ధం : **విజయవాడ,**

**తేది : 07 మే, 2023.**

మణిపూర్‌లో హింసాత్మక ఘటనల నేపథ్యంలో కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉన్న విద్యార్థులను తక్షణమే రాష్ట్రానికి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది.

గత కొద్దిరోజులుగా రిజర్వేషన్ల సమస్యపై మణిపూర్ రాష్ట్రంలో ఏర్పడిన ఘర్షణలతో, అత్యవసర పరిస్థితి కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులిచ్చారు. అక్కడ ఎన్.ఐ.టి.లో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి దారుణంగా ఉంది. చాలా ఆందోళనతో ఉన్నారు. తెలంగాణా ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక విమానాల ద్వారా తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నది. మణిపూర్‌లో అన్ని కమ్యూనికేషన్స్ ధ్వంసమైన నేపథ్యంలో తల్లిదండ్రులు ఇక్కడ తల్లడిల్లుతున్నారు. కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మణిపూర్‌లో చదువుతున్న విద్యార్థులను తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి